క్లుప్తంగా

మొక్కలు నాటి సంరక్షించాలి



నిజామాబాద్ రూరల్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఉమ్మడి జిల్లా దేవాదాయ సహాయ కమిషనర్ విజయరామారావు తెలిపారు. మంగళవారం రూరల్ మండలంలోని మాధవనగర్ సాయిబాబా ఆలయంలో వనమహోత్సవంలో భాగంగా ఆలయ సిబ్బందితో కలిసి మొక్కలునాటారు. ఆయన మాట్లాడారు. ఆలయ ప్రాంగణంలో వేపమొక్కలు 20, కానుక -20, టేకు-10, యూకోలిప్టస్ 10 మొక్కలు నాటారు. అనంతరం ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహక అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యాలయ పర్యవేక్షకులు రవి ప్రకాష్, పరిశీలకులు కమల, ఆలయ కార్య నిర్వాహణాధికారులు రాం రవిందర్, జి.వేణు,ప్రభు రాంచందర్, శ్రీధర్,రాములు, వివిధ దేవాలయ అర్చకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

హాకీ అకాడమీకి ఎంపిక



సిరికొండ: తెలంగాణ రాష్ట్ర హాకీ అకాడమీకి తూంపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారుడు జశ్వంత్ ఎంపికై నట్లు మంగళవారం జెడ్పీహెచ్ఎస్ పీడీ నగేష్ తెలిపారు. వనపర్తిలో గత నెలలో స్పోర్ట్స్ అకాడమీ నిర్వహించిన ఎంపిక పోటీలలో ప్రతిభ కనబర్చి అకాడమీకి ఎంపికయ్యాడన్నారు. తెలంగాణ హాకీ అకాడమీలో మంచి శిక్షణ పొంది రాష్ట్రానికి, దేశానికి ప్రాతినిధ్యం వహించాలని ఎంఈవో రాములు, ఇన్‌చార్జి హెచ్ఎం మనోహర్‌లు జశ్వంత్‌ను కోరారు. జశ్వంత్‌ను వారితో పాటు జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు విశాఖ గంగారెడ్డి, కార్యదర్శి రమణ అభినందించారు.

బౌద్ధుల హక్కుల కోసం ఉద్యమం చేస్తాం



నిజామాబాద్‌నాగారం: దేశవ్యాప్తంగా బౌద్ధుల హక్కుల సాధన కోసం ఉద్యమం చేస్తామని ది బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంబ్లె దేవిదాస్, ప్రధాన కార్యదర్శి దయానంద సోలంకి అన్నారు. నగరంలో ధర్నా చౌక్‌లో మంగళవారం వారు నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బీహార్ ప్రభుత్వం రూపొందించిన చట్టం ప్రకారం, మహాబోధి మందిరాన్ని నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన ట్రస్టు బోర్డులో మెజారిటీ బౌద్ధులు ఉండకూడదనే నిబంధన ఉందన్నారు. ఇందుకు నిరసనగా 10 రోజుల పాటు శాంతియుత ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ది బుద్ధిష్ట్ సొసైటీ కోశాధికారి సంజయ్ గంగానే, ఉపాధ్యక్షులు వాగ్మా రే అంతేశ్వర్, అశోక్ భగ్యవాన్, గౌతమ్ కాంబ్లే, బౌద్ధ మతస్తులు పాల్గొన్నారు.

నాసా స్పేస్ కాంటెస్టులో విద్యార్థుల ప్రతిభ



నిజామాబాద్ రూరల్: వినాయక్‌నగర్‌లో గల శ్రీచైతన్యపాఠశాల బ్రాంచ్-2లో నిర్వహించిన నాసాస్పేస్ కాంటెస్టులో విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. ప్రిన్సిపల్ లతాగౌడ్ మాట్లాడుతూ అమెరికాలోని నాసా ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్టు-2025లో విద్యార్థులు చేసిన ప్రాజెక్టుకి జాతీయ స్థాయిలో రెండో బహుమతి దక్కిందని తెలిపారు. కాంటెస్టులో ప్రతిభను కనబరిచిన విద్యార్థులను మంగళవారం అభినందించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	99,800	వెండి(కిలో)	1,19,500
22 క్యారెట్స్	92,130	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	140
	(కిలోకు)	లైవ్	100
స్కిన్‌లెస్	180	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	50	గాజరుగడ్డ	30	60
బెండకాయ	40	70	పచ్చిమిర్చి	60	100
బీరకాయ	20	40	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	25	50
బీర్నిసుకాయ	50	80	గోబిగడ్డ	15	30
కాకరకాయ	30	50	గోబిపువ్వు	40	70
వంకాయ	40	60	బీట్‌రూట్	30	60
పాలకూర	20	40	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	30	50
కొత్తిమీర	15	30	చిక్కుడుకాయ	40	70
పుదీనా	60	90	గోరుచిక్కుడు	40	80
క్యాప్సికం	50	90			

-సుభాష్‌నగర్

బైపాస్ రోడ్డు బాగయ్యేదెన్నడో..

- అధ్వానంగా మారిన పడకల్ - జక్రాన్‌పల్లి రోడ్డు
- వర్షం కురిసినప్పుడు రాకపోకలకు అంతరాయం
- అధికారులు పట్టించుకోవాలని ఇరుగ్రామాల ప్రజల వినతి



కల్వర్టు తెగిపోవడంతో అధ్వానంగా మారిన రోడ్డు



పడకల్ నుంచి జక్రాన్‌పల్లికి వెళ్లే మార్గంలో నిలిచిన నీళ్లు

జక్రాన్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): జక్రాన్‌పల్లి మండలంలోని పడకల్ నుంచి జక్రాన్‌పల్లికి వెళ్లే బైపాస్ రోడ్డు అధ్వానంగా మారింది. రోడ్డంతా బురదమయంగా మారడంతో ఈ రోడ్డు వెంటే ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జక్రాన్‌పల్లికి వెళ్లడానికి ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి కాకుండా బై పాస్ గుండా వెళితే వాహనదారులకు మూడు కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. పడకల్, కేశ్‌పల్లి గ్రామస్తులు ఈ రోడ్డు వెంటే జక్రాన్‌పల్లి మండల కేంద్రానికి వెళ్తుంటారు. ఈ బైపాస్ రోడ్డు మధ్యలో కల్వర్టు తెగిపోవడంతో నీరంతా ఒక దగ్గరకి వచ్చి చేరుతుంది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు బాగా కురిసినప్పుడల్లా ఇరు గ్రామాల ప్రజలకు రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. అంతేకాక రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ప్రయాణం నరకప్రాయంగా మారుతోంది. అంతేకాక ఈ రోడ్డు వెంట వెళ్లే ద్విచక్ర వాహనాలు గుంతలలో దిగబడిపోతున్నాయి. ఈ రోడ్డును బాగు చేయాలని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఇరు గ్రామాల ప్రజలు వాపోతున్నారు.మండల ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి బై పాస్ రోడ్డును బాగు చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బందులు ఎదురవుతున్నాయి



మండలానికి వెళ్లడానికి దూరం తగ్గుతుందనే ఉద్దేశ్యంతో ఈ బైపాస్ రోడ్డు వెంట ప్రయాణిస్తున్నాం. రోడ్డుపై గుంతలలో వర్షపు నీరు నిలవడంతో బురదగా మారి నడవడానికి, ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ రోడ్డు వెంట ప్రయాణించాలంటేనే భయమేస్తోంది.

– భాస్కర్, కేశ్‌పల్లి

అధికారులు పట్టించుకోవాలి



పడకల్ నుంచి జక్రాన్‌పల్లి మండలానికి వెళ్లడానికి ఇదే సరైన మార్గం. ఈ బై పాస్ రోడ్డును బాగు చేయాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదు. మండలంలో ప్రజలకు ఎక్కువగా అవసరం లేని రోడ్లను బీటీగా మారుస్తున్నారు. నిత్యం ఎంతో మంది ప్రయాణించే ఈరోడ్డును అధికారులు పట్టించుకోవాలి.

– పన్నాల గంగారెడ్డి, పడకల్

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి



సిరికొండలో మాట్లాడుతున్న దినేష్ కులాచారి

సిరికొండ/ఇందల్వాయి : స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చాటాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి పేర్కొన్నారు. సిరికొండ, ఇందల్వాయి మండల కేంద్రాల్లో పార్టీ మండల కార్యశాలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ పోటీకి ఆసక్తి ఉన్న వారు పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. స్థానిక సంస్థల్లో వీలైనన్ని ఎక్కువ సర్పంచ్,ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకోవాలని, అందుకు బూత్ కమిటీ సభ్యులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జులు నిర్విరామంగా కృషి చేయాలన్నారు. ఎంపీటీసీ స్థానాలకు ఇంచార్జ్‌లను నియమించారు. పద్మారెడ్డి, ఎన్నికల ఇంచార్జ్ సందీప్, పార్టీ ఇంచార్జ్ కర్క గంగారెడ్డి, అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి, నక్క రాజేశ్వర్, సంజీవ్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, బాబురావు, రాజేందర్, మండల అధ్యక్షుడు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు చిన్ను,మాజీ అధ్యక్షుడు రాజన్న, ప్రదీప్ రెడ్డి, కుంట మోహన్ రెడ్డి, మతంల శేఖర్,జగత్ సింగ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

సాగు నీరు అందించాలని వినతి

సిరికొండ: సిరికొండ మండలానికి వెంటనే సాగు నీరు అందించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ రవీందర్‌రావుకు పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం మంగళవారం అందచేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతు ఉమ్మడి రాష్ట్రంలో ప్యాకేజీ 20, 21 ద్వారా సిరికొండ మండలానికి సాగు నీరందిస్తామని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం మంచిప్ప చెరువు నుంచి ఎత్తిపోతల ద్వారా సాగు నీరందిస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. రెండు ప్రభుత్వాలు తమ వాగ్దానాలు నెరవేర్చకపోవడం వల్ల సాగు నీరు లేక మండలంలో వేలాది ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పనులను త్వరగా పూర్తి చేయించి సాగు నీరందించాలని ఆయన డిమాండ్ చేశారు. నాయకులు రామస్వామి, రాజేశ్వర్‌రెడ్డి, నక్క రాజేశ్వర్, రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిజాం అరాచకాలకు ఎదురొడ్డిన కవి దాశరథి



ఖిల్లా జైలులో దాశరథి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జిల్లా జైలర్ దశరథం, మారయ్యగౌడ్



బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..

నిజామాబాద్ రూరల్ : నిజాం అరాచకాలకు ఎదురొడ్డిన మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు అని సీనియర్ కవి కందకుర్తి యాదవరావు అన్నారు. దాశరథి కృష్ణమాచార్యుల శతజయంతి సందర్భంగా మంగళవారం నగరంలోని కోటగల్లీలో గల ఇతిహాస సంకలన సమితి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి సభలో దాశరథి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాధ్యక్షులు చిలుముల మోహన్ దాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి కందకుర్తి ఆనంద్, జిల్లా కార్యదర్శి డాక్టర్ మంత్రిపల్లి భూపతి, రాజేష్, మిలింద్, తాటి వీరేశం తదితరులు పాల్గొన్నారు. అలాగే ఖిల్లా జైలులో దాశరథి కృష్ణామాచార్యుల విగ్రహానికి జిల్లా జైలర్ దశరథం, మారయ్యగౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్కదేవేందర్‌గుప్తా, ఇతిహాస సంకలన సమితి జిల్లా సంరక్షకులు తాటి వీరేశం పూలమాలలువేసి నివాళులర్పించారు. నగరంలోని వినాయక్‌నగర్‌లోని తెలంగాణ రచయితల వేదిక సంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌లాల్ దాశరథి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రూరల్ మండలం గుండారం పాఠశాలలో విద్యార్థులకు దాశరథి రాసిన పద్యాల పోటీ, పాటల పోటీ, వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దాశరథి జయంతి

నిజామాబాద్ అర్బన్: దాశరథి కృష్ణమాచార్యుల జయంతిని పురస్కరించుకొని మంగళవారం నగరంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దాశరథి చిత్రపటానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు సిర్ప రాజు, జిల్లా నాయకులు: తెలంగాణ శంకర్, శేఖర్ రాజు, అగ్గు సంతోష్, చింతకాయల రాజు, అంబటి శ్రీనివాస్ గౌడ్, ఫయీం ఖురేషి , నీలం రెడ్డి, మాకు రవి, బస్వరాజు, విజయ్ కుమార్, కృష్ణ తదితరులున్నారు.

ఐటీఐ గ్రౌండ్‌లో వసతులు కల్పిస్తా



ఐటీఐ గ్రౌండ్ వాకర్స్‌తో నుడా చైర్మన్ కేశ వేణు

నిజామాబాద్ సిటీ : జిల్లాకేంద్రంలోని శివాజీనగర్ ఐటీఐ గ్రౌండ్‌ను నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, నుడా చైర్మన్ కేశవేణు పర్యవేక్షించారు. మంగళవారం ఉదయం స్థానికులతో కలిసి గ్రౌండ్‌లో వాకింగ్ చేశారు. గ్రౌండ్‌లో వాకర్స్ కోసం ప్రత్యేక వాకింగ్ ట్రాక్ లేనందున వాకింగ్‌కు ఇబ్బందిగా ఉంటోందని వాకర్స్ కేశ వేణుకు తెలిపారు. ఓపెన్ జిమ్‌ను కూడా ఏర్పాటు చేయాలని కోరారు. నగరంలో పాలిటెక్నిక్ గ్రౌండ్ తర్వాత ఎక్కువ మంది వాడుకునేది ఈ గ్రౌండ్‌నేనని తెలిపారు. స్థానికుల అవసరాల మేరకు ఈ గ్రౌండ్‌లో వసతులు కల్పించాలని, పూల మొక్కలు నాటాలని, ఐటీఐ గ్రౌండ్‌ను స్థానికులకు అనుకూలంగా మార్చాలని కోరారు. నగరంలో జనాభాకు అనుగుణంగా పార్కులు లేవని పులాంగ్ నుంచి వర్ని చౌరస్తా వరకు ఉన్న డివిజన్‌లలో పార్కులు కూడా లేవని కేశ వేణు దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ స్థలాలు ఉంటే పార్కులను ఏర్పాటుచేయాలని కోరారు. అధికారులతో మాట్లాడి ఎస్టిమేషన్ వేయిస్తానని మాట ఇచ్చారు. అవసరమేతే నుడా నిధులను కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వాకర్స్ సభ్యులు కేశ వేణును శాలువాతో సత్కరించారు. నుడా చైర్మన్‌ను కలిసినవారిలో సర్దార్ నరేందర్‌సింగ్, అమీస్, రమేష్, వినోద్‌లున్నారు.

ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలి



నిజామాబాద్ సిటీ : విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని విద్యుత్ భవన్ వద్ద వంటా-వార్పు కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం జిల్లాకేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జేఏసీ జాయింట్ డిప్యూటీ సెక్రెటరీ సింగిరెడ్డి చంద్రారెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. విద్యుత్ సంస్థలో పనిచేస్తూ 19,600 మంది ఆర్టిజన్ కార్మికులను విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సుజాయిత్ అలీ, రవికిరణ్, మురళి జాదవ్, నర్సాగౌడ్, సునీల్‌గౌడ్ పాల్గొన్నారు.

అహ్మదీ మార్కెట్ మటన్ వర్తకులకు న్యాయం చేయాలి



నిజామాబాద్ సిటీ: జిల్లాకేంద్రంలోని అహ్మదీబజార్‌లో మటన్ విక్రయించే వర్తకులకు న్యాయం చేయాలని మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్, నుడా చైర్మన్ కేశ వేణులను కలిసి కోరారు. బుధవారం బల్దియా కమిషనర్ చాంబర్‌లో కమిషనర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వర్తకులు మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా తాము అహ్మదీబజార్‌లో మటన్, చికెన్, చేపలు విక్రయిస్తున్నామని తెలిపారు. ఆ స్థలంలో ప్రస్తుతం కార్పొరేషన్ అధికారులు సమీకృత మార్కెట్ కాంప్లెక్స్‌ను నిర్మించారన్నారు. ఈ కాంప్లెక్స్‌లో తమకు మడిగెలు (గదులు) కేటాయించాలని కోరారు. కాంప్లెక్స్‌లో షెట్టర్లు కేటాయింపులో తమకు న్యాయం చేయాలని కోరారు.

ఘనంగా అర్గుల్‌లో బోనాల పండుగ



బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు



బోనాలతో ఈఎమ్ఆర్ఎస్ విద్యార్థులు

జక్రాన్‌పల్లి: మండలంలోని అర్గుల్ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ గోర్త పద్మరాజేందర్ ఇంటి నుంచి పెద్ద ఎత్తున కళాకారుల నృత్యాలతో బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేందర్ మాట్లాడుతూ బోనాలతో గ్రామదేవతలకు ఊరేగింపు వెళ్తామన్నారు. పాడి పంట పి ల్లా పాప సల్లంగా ఉండాలని మొక్కులు తీర్చుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో..

ఇందల్వాయి: ఇందల్వాయి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో బోనాల పండగను విద్యార్థులు,ఉపాధ్యాయులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు పోతురాజుల వేషధారణలో మహిళ ఉపాధ్యాయులు బోనాలకు పూజలు నిర్వహించారు. పాఠశాల ఆవరణలో సంప్రదాయక నృత్యాలు చేస్తూ పాటలు పాడారు. ప్రిన్సిపల్ రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



సిరికొండ: మండల గౌడ యువసేన నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నట్లు సభ్యులు తెలిపారు. అధ్యక్షుడిగా పెద్దవాల్గోట్ గ్రామానికి చెందిన కోరేపు శ్రీకాంత్‌గౌడ్, గౌరవాధ్యక్షుడిగా గణేష్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా రవీందర్‌గౌడ్, సురేష్, ప్రధాన కార్యదర్శులుగా కిషోర్, హరీష్, కార్యదర్శులుగా శ్రీధర్, రాజుగౌడ్, సభ్యులుగా సునీల్, మహేష్‌లు ఎన్నికయ్యారు. జిల్లా గౌడసేన బాధ్యులు శ్రీనివాస్‌గౌడ్, సునీల్‌గౌడ్, శ్రీకాంత్, చంద్రశేఖర్, మహేందర్, విఘ్నేశ్వర్‌లు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగులో బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాకారం రవి పంపిణీ చేశారు. అజియాస్‌కు రూ. 30 వేలు, అఖిలకు రూ. 18 వేలు, రజితకు రూ. 38 వేలు చెక్కులను అందచేశారు. పార్టీ నాయకులు బాకారం సంతోష్, కుందేళ్ల శ్రీనివాస్, బండారి నరేష్, గాండ్ల ప్రవీణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు నక్క రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ధన్‌పాల్



నిజామాబాద్ రూరల్: తిరుమల శ్రీవారిని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మంగళవారం దర్శనం చేసుకున్నారు. వేద పండితులు శాలువాతో ఎమ్మెల్యేను సన్మానించారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మంచాల జ్ఞానేందర్, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు ధన్ పాల్ శ్రీనివాస్, శ్రీనివాస్ తదితరులున్నారు.

ఎల్ఈడీ లైట్ల అందజేత

సిరికొండ: మండలంలోని ముషీర్‌నగర్ గ్రామంలో క్రీడా ప్రాంగణానికి ఎల్ఈడీ లైట్లను విరాళంగా డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్‌రెడ్డి అందజేశారు. యూత్ కాంగ్రెస్ రూరల్ అధ్యక్షుడు మహేందర్, కామారెడ్డి సంతోష్‌రెడ్డి, భానుచందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు మోహన్, కార్యదర్శి జగన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్ గంగవ్వ జీవితం స్ఫూర్తిదాయకం

నిజామాబాద్ రూరల్: వేల్పూర్ గంగవ్వ జీవితం స్ఫూర్తిదాయకమని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు అన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షులు వేల్పూరు భూమయ్య తల్లి వేల్పూర్ గంగవ్వ అనారోగ్యంతో మృతిచెందింది.మంగళవారం పార్థివ దేహాన్ని మోపాల్ మండలం తాడెం గ్రామంలో ఆమె అంతిమయాత్ర నిర్వహించారు. గంగవ్వ తన కళ్లను లయన్స్ క్లబ్‌కు దానం చేసింది. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు,డివిజన్ కార్యదర్శి పరుచూరి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి, నీలం సాయిబాబా, ప్రజా సంఘాల నాయకులు తదితరులున్నారు.

ఘనంగా తీజ్ పండుగ



నిజామాబాద్ రూరల్/మోపాల్ : నిజామాబాద్ రూరల్ మండలం మల్కాపూర్ తండాలో, మోపాల్ మండలం అమ్రాబాద్ శివారు గుండ్యా నాయక్ తండాలో మంగళవారం తీజ్ పండుగను ఘనంగా నిర్వహించారు. పెళ్లి కాని యువతులు గోధుమ బుట్టలకు ప్రత్యేక పూజలు చేశారు.. అనంతరం వాటిని ఊరేగింపు గా తీసుకెళ్లి స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. మల్కాపూర్ తండాలోని జగదాంబ మాత శ్రీ సేవాలాల్ మహరాజ్, శ్రీరామారావు మహరాజ్ మందిరాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

సీఎస్ఐ మోడరేటర్‌కు సన్మానం



రూబెన్ మార్క్ దంపతులను సన్మానిస్తున్న డిచ్‌పల్లి ఫాస్టరేట్ ప్రతినిధులు

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): చారిత్రాత్మకమైన చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా (సీఎస్ఐ) నూతన మోడరేటర్ రైట్ రెవరెండ్ డాక్టర్ కే.రూబెన్ మార్క్, కోశాధికారి డిచ్‌పల్లి క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ (సీఎంసీ) డైరెక్టర్ డాక్టర్ విమల్ సుకుమార్‌లను డిచ్‌పల్లి పాస్టరేట్ ప్రెసిబిటర్ ఇంచార్జీ రెవరెండ్ దేవీ ఏసుకుమార్, ఫాస్టరేట్ సెక్రటరీ, మెదక్ డయాసిస్ ప్రాపర్టీ బోర్డు మెంబర్ మెట్టు శ్యాంసన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆదివారం చెన్నై సీఎస్ఐ సినాడ్ లో సోమవారం జరిగిన ఉత్కంఠభరితమైన ఎన్నికల్లో మోడరేటర్‌గా డాక్టర్ రూబెన్ మార్క్, కోశాధికారిగా డాక్టర్ విమల్ సుకుమార్ లు ఎన్నిక కావడం మెదక్ డయాసిస్ పరిధిలోని క్రైస్తవులకు సంతోషకరమైన విషయమన్నారు. వీరిద్దరి నేతృత్వంలో డిచ్‌పల్లి సీఎంసీ కళాశాలకు పూర్వ వైభవం వస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. మోడరేటర్, కోశాధికారి లకు డిచ్‌పల్లి ఫాస్టరేట్ క్రైస్తవుల తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఫాస్టరేట్ సభ్యులు ప్రశాంత్, ప్రశాంత్ రాజ్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

చర్యలు తీసుకోవాలి

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి మండలం సుద్దపల్లి గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం కళ్లను తొలగించిన దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని బీఎస్పీ రూరల్ నియోజకవర్గం ఇన్‌చార్జి నీరడి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. మంగళవారం సుద్దపల్లి లోని అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించారు. నిజామాబాద్ ఏసీపీ రాజావెంకటరెడ్డి, డిచ్‌పల్లి ఎస్సై ఎండీషరీఫ్ లకు ఫోన్ చేసి అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ రూరల్ నియోజకవర్గం అధ్యక్షుడు పోతే ప్రవీణ్, ఉపాధ్యక్షులు షకీల్ అహ్మద్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

అత్యాచార నిందితుడిని ఉరి తీయాలి

తెయూ(డిచ్‌పల్లి): ఒడిశా రాష్ట్రంలో విద్యార్థినిపై అత్యాచారం చేసిన ఆ రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు ఉదిత్ ప్రధాన్ ను ఆ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డుపై ఉరి తీయాలని తెలంగాణ యూనివర్సిటీ ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లో ఇంజనీరింగ్ విద్యార్థినిపై ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు అత్యాచారానికి పాల్పడటాన్ని నిరసిస్తూ మంగళవారం తెయూ ఏబీవీపీ ఆధ్వర్యంలో సెంట్రల్ లైబ్రరీ వద్ద అతడి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అమృత్ చారి మాట్లాడారు. ఏబీవీపీ వర్సిటీ అధ్యక్షుడు సాయికుమార్, జాయింట్ సెక్రెటరీ సమీర్, నాయకులు పృథ్వి, అశోక్, మధు, అనిల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యూఎస్‌పీసీకి మద్దతు ఇవ్వాలి

ఇందల్వాయి: విద్యారంగం ఉన్నతితో పాటు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి యూఎస్‌పీసీ దశలవారీగా చేస్తున్న పోరాటాలకు ఉపాధ్యాయులు మద్దతు ఇవ్వాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం.బాలయ్య పిలుపునిచ్చారు. మండలంలోని పలు పాఠశాలల్లో మంగళవారం చిన డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పెంటన్న, డీటీఎఫ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనాన్ని అందించాలి

ధర్పల్లి: విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తహసీల్దార్ శాంత సూచించారు. ధర్పల్లిలోని కేజీబీవీ హోన్నాజీపేటలోని ప్రభుత్వ పాఠశాలను మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగదిలో సరుకులను పరిశీలించారు. వంటగది పరిశ్రమతో పాటు పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తహసీల్దార్ పేర్కొన్నారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సుమలత ఉన్నారు.

ఈ పాస్ ద్వారానే ఎరువుల అమ్మకాలు జరపాలి

డిచ్‌పల్లి: ఈ పాస్ మిషన్ ద్వారానే ఎరువుల అమ్మకాలు జరపాలని నిజామాబాద్ క్లస్టర్ ఆఫీసర్ సత్యానారాయణ సూచించారు. మంగళవారం డిచ్‌పల్లి మండలంలోని సుద్దపల్లి, యానంపల్లి, సుద్దులం, కొరట్‌పల్లి, రాంపూర్ గ్రామాల్లోని సొసైటీల గోదాంలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా గోదాంలలో యూరియా నిల్వలను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్‌లను, ఈ పాస్ లోని వివరాలను సరి చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదన్నారు. సొసైటీ అధికారులు, సిబ్బంది రైతులందరికీ యూరియా అందేలా చూడాలని సూచించారు. డిచ్‌పల్లి సొసైటీ సీఈవో సాయిలు, అసిస్టెంట్ శ్రీకాంత్ ఉన్నారు.